సంక్షేమం చేరని ఇల్లు లేదు..

మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి

ప్రచారంలో పాల్గొన్న బండ్ల జ్యోతి

కేటీదొడ్డి, అక్టోబర్ 31 : గతంలో ఎవరికైనా సంక్షేమం అందాలంటే ఎన్నో అడ్డంకులు ఉండేవని, నేడు కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమం అందని ఇల్లు లేదని ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం కేటీదొడ్డిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గద్వాలలో కొత్తవారు వచ్చి తమను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెబుతూ కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. జెడ్పీ చైర్మన్ పదవి ఇస్తే ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఆ రోజు కృష్ణమోహన్‌రెడ్డి సపోర్టు చేయకపోతే ఆ పదవీ వచ్చేదా అని ప్రశ్నించారు. కర్ణాటకలో కరెంటు ఇవ్వలేరు గానీ తెలంగాణలో ఏవేవో చేస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.16వేలకు పెరుగుతుందని, ఫించన్ రూ.4వేలు, ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల బీమా వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు హనుమంతు, నాయకులు చక్రధర్ రావు, యుగేంధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలనుత రిమికొట్టాలి

తండాలను జీపీలుగా మార్చింది బీఆర్ఎస్సే..

ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి

సాకేత్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న గిరిజన మహిళలు

గట్టు, అక్టోబర్ 31 : తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇంటింటికీ కృష్ణన్న ప్రచారయాత్రలో భాగంగా ఆయన బస్వాపురం, నల్లగట్టుతండా, బింగిదొడ్డి తండాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా సాకేత్‌రెడ్డికి గిరిజన మహిళలు ఆటపాటలతో స్వాగతం పలికారు. అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఎప్పుడూ ప్రజల వైపు చూడని ప్రతిపక్ష పార్టీలు ఓట్లకోసమే వస్తున్నాయనే విషయాన్ని ప్రజలు వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు నెల మాత్రమే సమయం ఉందని, శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు కృష్ణవేణి, జములమ్మ, ఎంపీటీసీలు ఆనంద్‌గౌడ్, నరసింహులు, ఉపసర్పంచులు పల్లవి, పార్వతి, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు బిలకంటి రాము, నాయకులు బస్వరాజు, శివప్ప, రాము నాయుడు, బజారి, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీపై ఆశాలకు శిక్షణ

ఆశ కార్యకర్తలతో మాట్లాడుతున్న వైద్యాధికారిణి

మల్దకల్, అక్టోబర్ 31 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు ఎన్‌సీడీ కార్యక్రమంపై మండల వైద్యాధికారిణి డా.స్వరూపరాణి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. బీపీ, షుగర్, క్యాన్సర్, బెస్ట్ క్యాన్సర్ తదితర వ్యాధులపై వివరించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా రోగులకు పరీక్షలు చేశారు. ప్రతి ఆశా కార్యకర్త వారంలో మూడు రోజులపాటు రోగులను గుర్తించాలన్నారు. ప్రతి రోజూ 30మంది రోగులను గుర్తించి వారి వివరాలను ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ చేయాలని సూచించారు. పీహెచ్‌సీలో ఈ నెలలో 31 సాధారణ కాన్పులు జరిగాయన్నారు. కార్యక్రమంలో శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉక్కు మనిషి'ని ఆదర్శంగా తీసుకోవాలి

కస్తూర్బా ఎస్‌వో గోపిలత

ఘనంగా సమైక్యతా దినోత్సవం

పటేల్‌కు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు

గట్టు, అక్టోబర్ 31 : ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కస్తూర్బా ఎస్‌వో గుంటి గోపిలత సూచించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో సర్దార్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమైక్యతా ప్రతిజ్ఞ చేయించి సమైక్యతా రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటేల్ స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడంలో ముఖ్యపాత్ర వహించాడని కితాబిచ్చారు. అనేక సాంఘిక ఉద్యమాల్లో పాల్గొన్న సర్దార్ తన విలక్షణమైన తీరుతో జఠిలమైన సమస్యలను కూడా పరిష్కరించేవాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో పీఈటీ రేష్మ, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దార్ చిరస్మరణీయుడు

గద్వాల టౌన్, అక్టోబర్ 31 : సర్దార్ వల్లభాయ్ పటేల్ చిరస్మరణీయుడని ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్‌బాషా అన్నారు. కళాశాలలో ఐక్యతాదివస్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, అధ్యాపకులు మంజులత, పవన్‌కుమార్, భిక్యానాయక్, శ్రీనివాస్, రాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు

మల్దకల్, అక్టోబర్ 31 : మండలంలోని అమరవాయి, మేకలసోంపల్లి, విఠలాపురం గ్రామాల్లో మంగళవారం గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవాయి, మేకలసోంపల్లి, విఠలాపురంలో 2,801 గొర్రెలు, 166 మేకలకు పారుడు రోగం వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని గొర్రెల కాపరులు, పశువుల యజమానులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రాఘవేందర్, రాజేంద్ర, అర్జున్‌సింగ్, రామాంజనేయులు, మధు, ఆంజనేయులు పాల్గొన్నారు.

అమరవాయిలో గొర్రెలకు టీకాలు వేస్తున్న సిబ్బంది

చిన్నారులకు వైద్య పరీక్షలు

గద్వాల టౌన్, అక్టోబర్ 31 : జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానలో హైదరాబాద్ స్పెక్ట్రా దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్దప్ప శిబిరాన్ని ప్రారంభించగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న 56మంది పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు చేశారు. 23మంది పిల్లలకు ఆపరేషన్ అవసరమని గుర్తించి మిగతా వారికి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో గుండె వ్యాధి నిపుణులు దాసరి ప్రసాద్‌రావు, డాక్టర్ మైథిలి, గంగాధర్, గణేశ్, ప్రవీణ్ , జయరాజ్, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు ప్రశంస

గద్వాల అర్బన్, అక్టోబర్ 31 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ శేఖర్ గెలుపొందడంతో ఎస్పీ రితిరాజ్ మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బహుమతితోపాటు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు శ్రీకాంత్, విజయ్‌భాస్కర్ తదితరులున్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న శేఖర్

వ్యాసరచనలో గట్టు విద్యార్థిని ప్రతిభ

గట్టు, అక్టోబర్ 31 : పోలీస్ ఫ్లాగ్‌డేను పురస్కరించుకొని జిల్లా పోలీస్‌శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గట్టు జూనియర్ కళాశాల విద్యార్థిని అశ్విని ప్రథమస్థానం సాధించింది. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్పీ రితిరాజ్ ఆమెకు ప్రశంసాపత్రం అందజేశారు. విద్యార్థిని ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి హృదయరాజు అభినందించారు.

జూరాలకు స్వల్ప వరద

ధరూరు, అక్టోబర్ 31: జూరాల ప్రాజెక్ట్‌కు వరద కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 1,900 క్యూసెక్కులు ఉండగా భీమా లిఫ్ట్-2కు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ కాల్వ ద్వారా 920 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 731, ఆర్డీస్ లింక్ కెనాల్ ద్వారా 300, సమాంతర కాల్వ ద్వారా 850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లో 6.340 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 2.663 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్లాటు అమ్మబడును

భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.

* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్

సంప్రదించాల్సిన ఫోన్ నెం.

6301465612

No brokers please, genuine parties may contact.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794